




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 11 జూలై 2025


# 17 మంది అధికారులకు కలెక్టర్ నోటీసులు

## : ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాకపోవడంపై సీరియస్

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్: : ప్రజల సమస్యలను వినేందుకు, పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారు లు లైట్ తీసుకుంటే సరిపోదు అన్న కఠిన సంకేతాలను కలెక్టర్ ప్రావీణ్య పంపించారు. సోమవారం జరిగిన ప్రజావాణి సమావేశానికి హాజరుకాని 17 మంది జిల్లా అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎందుకు హాజరుకాలేకపోయారో మూడు రోజుల్లోగా స్పష్టమైన వివరణ ఇవ్వాలని నోటీసులో కలెక్టర్ ఆదేశించారు. సరైన వివరణ లేకపోతే సంబంధిత శాఖల ద్వారా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి ఏ రకమైన ఫిర్యాదులు వచ్చినా వాటిని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రతి వారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని, ప్రతి అధికారికి తన బాధ్యత ఉందని మరోసారి అధికారులు గుర్తించాలన్నారు. ఈ నోటీసులతో జిల్లా స్థాయిలో అధికారుల్లో కలకలం రేగింది. ఇకపై ప్రజా కార్యక్రమాలను అలసత్వంగా తీసుకుంటే ఉపేక్షించమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



# అక్రమంగా పార్క్ లో పోసిన మట్టి తొలగింపు

## : కమిషనర్ కిషన్ ఆదేశాలతో చర్యలు





మిగతా 5లో

## షార్ట్ సర్ క్యూట్ తో

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు దగ్ధం..

- ఉదయం ఎనిమిది గంటల సమయంలో ప్రమాదం సంభవించింది
- ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడిన విద్యార్థులు
- పిల్లల ప్రాణాలు అరచేతిలో... ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో అగ్ని ప్రమాదం...
- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు..అప్రమత్తంతో విద్యార్థులను కిందకు దింపిన డ్రైవర్ నర్సింలు క్లీనర్ సిబ్బందిమంటలను అదుపు చేశారు
- అగ్ని ప్రమాదం మోటార్ విఫలం అయ్యిందా? విచారణలో స్పష్టత రావాలి
- అగ్నికి హాహుతి అయిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు
- ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక
- కళ్యాణి వెంచర్ సమీపంలో ఘటన




మిగతా 4లో

# ఏసీబీ వలలో తిమింగలాలు

- స్పేషల్ డిప్యూటీ కలెక్టర్,డి టి, డ్రైవర్ అరెస్టు
- రూ. 65వేలు లంచం తీసుకుంటు పట్టివేత




జహీరాబాద్, మేజర్ న్యూస్ : ఏసీబీ వలలో తిమింగలాలు పడ్డాయి. బాదితుడి నుండి రూ. 65వేలు లంచం తీసుకుంటు స్పేషల్ డిప్యూటీ కలెక్టర్ రాజారెడ్డి, డి. టి సతీష్, డ్రైవర్ దుర్గమ్మ, గురువారం పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు మెదక్ రెంజ్ డిఎస్పీ సుదర్శన్ వివరాలను వెల్లడించారు. పిర్యాదు దారుడు న్యాల్కల్ మండలంలోని ఉసేల్లి గ్రామంలోని 3.21 ఎకరాల భూమి నిమ్జ్ కోసం ధరఖాస్తు చేసుకున్నారు. పిర్యాదు దారుడు తమ దగ్గర ఉన్న పత్రాలతో (ఫైల్)ను ప్రసేస్ చేసి జహీరాబాద్ నిమ్జ్ కు పంపినందుకు ఆయనకు నష్ట పరిహారం కింద రూ. 52,87,500చెక్కును బ్యాంకు కు పంపారు. మొత్తానికి గాను డిమాండ్ చేసిన రూ. 65వేలు లంచం ఇచ్చే సమయంలో ఏసీబీ అధికారులు నిందితులైన నిమ్జ్ అధికారి స్పేషల్ కలెక్టర్ రాజారెడ్డి, డిటి. సతీష్, డ్రైవర్ దుర్గయ్యలను వల పన్ని పట్టుకున్నారు. నిమ్జ్ అధికారులు డిమాండ్ చేసిన మొత్తం రూ. 65వేలను ఏసీబీ అధికారులు నిందితుల నుండి స్వాదీనం చేసుకున్నారు. అతి అశకు పోయిన నిమ్జ్ అధికారులు ఏసీబీ వలలో చిక్కుకున్నారు.

# పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్ నిర్మాణాలు

- అధికార అనుమతులు లేకుండా రోడ్లు, ప్రహరీ నిర్మాణాలు
- సర్వే నంబర్లు 1౨4, 1౨6, 16, ౨౨లలో అక్రమంగా వెంచర్ అభివృద్ధి
- నాళాలు కబ్జా - రైతుల పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు
- రంగురంగుల బ్రోచర్లు విడుదల - ప్రజలను మోసం చేసే ప్రయత్నం





- ఫైనల్ లేఅవుట్ లేకుండానే ప్లాట్ అమ్మకాలు
- గతంలో కూల్చివేతలు చేసినా మారని తీరు
- ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మిగతా 8లో

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్







రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బురుగడ్డ పుష్పనగేష్ 12.50 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శంకుస్థాపన చేసి తెలుపడం జరిగింది.రెండు రోజులకు ఒకసారి డ్రైనేజీ నీరు రోడ్ పైన నిలిచి తీవ్ర ఇబ్బందులు పడి,ఎన్నో అవస్థలు పడ్డాము అని మా సమస్య పరిష్కారం అయ్యింది అని ఎంతగానే హర్షం వ్యక్తం చేసి ఘనంగా శాలువాతో సత్కరించిన స్థానిక మహిళలు,నాయకులు అనంతరం ధన్యవాదాములు తెలుపడం జరిగింది.వారితో ఇంజనీరింగ్ ఈఈ సురేష్,జలమండలి మేనేజర్ లోకేష్,నాయక్,కాలనీ అధ్యక్షులు శేష రెడ్డి,రాజేష్,అమృత్ సాగర్,నర్సింహ చారి,కలీమ్,సంభాషణ రావు,ప్రమోద్ గౌడ్,పవన్,కృష్ణమూర్తి,జ్యోతి,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

**- 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మూడింతల నష్టపరిహారం చెల్లించాలి. - ప్రతి రైతుకు 500 గజాలు ఇండ్ల స్థలం వెంటనే ఇవ్వాలి. - ఇంట్లో ఒకరికి పెర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలి : ప్రజా సంఘాల డిమాండ్.**



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామ రెవెన్యూ శివారులోని 418 సర్వేనెంబర్ లో గల అసైన్డ్ భూములను ప్రజా సంఘాలుగా పర్యటించడం జరిగింది. ఈ పర్యాటనలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. 50 సంవత్సరాల క్రితం తొగర్ పల్లి గ్రామంలో 116 మంది పేద రైతులకు ప్రభుత్వం అసైన్డ్ చేసిందని,అట్టి భూమిని పేదలు దున్నుకొని పంటలు పండించుకుని జీవనం కొనసాగిస్తున్నారని,పంటలు పండేటువంటి భూములను పరిశ్రమల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం సమంజసం కాదని అన్నారు. 44 ఎకరాల భూమిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుండి సేకరించి ఇళ్ల స్థలాలకై సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని.అనంతరం.. గెలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం సర్టిఫికెట్లను క్యాన్సల్ చేస్తూ.. గోదాముల నిర్మాణానికై ఈ 44 ఎకరాలను వాడుకోవాలని నిర్ణయం చేసిందనీ ప్రచారం జరుగుతుందని పేదలకు ఇచ్చిన సర్టిఫికెట్లు ఎందుకు క్యాన్సల్ చేశారని ప్రశ్నించారు..ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఈ భూములను పరిశ్రమల పేరుతో ఇవ్వాలని నిర్ణయించి భూములు కోల్పోయిన ఒక్కొక్క రైతులకు 121 గజాలు(ఒక గుంట) చొప్పున ఇస్తామని ఒప్పందం కుదుర్చుకొని ఎందుకు ఇవ్వలేదని ప్రతి రైతుకు వెంటనే 500 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. రైతులకు ముందుగా న్యాయం చేసిన తర్వాత రైతులు ఒప్పుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మూడింతల నష్టపరిహారం ఇచ్చి పరిశ్రమల ఏర్పాటు చేయాలని అన్నారు. భూములు కోల్పోతున్న ప్రతి ఇంట్లో ఇద్దరికీ పెర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాల కొండాపూర్ మండల కమిటీలు డిమాండ్ చేశాయి.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య,రామచందర్, సద్దాం హుస్సేన్, పందరి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ల జారీలో అలసత్వం వద్దు : మున్సిపల్ కమిషనర్ కే రమేష్ కుమార్



దుబ్బాక మేజర్ న్యూస్: మున్సిపాలిటీలో వాణిజ్య, వ్యాపార దుకాణాలకు సంబంధించి నత్తనడకన సాగుతున్న ట్రేడ్ లైసెన్సు జారీ ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కే. రమేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. గురువారం మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్సు జారీ, భువన్ యాప్ లో వివరాల నమోదు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీలోని 7,15వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించి లబ్ధిదారుల సమక్షంలో పుర సిబ్బంది కొలతలు వేసి, ముగ్గులు పోసే కార్యక్రమాన్ని గృహ నిర్మాణ శాఖ ఏఈ జాహ్నవితో కలిసి ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భువన్ యాప్ లో మున్సిపాలిటీలోని ఆస్తుల సమాచారాన్ని నమోదు చేయడం, మ్యాపింగ్ చేయడం, ఆస్తిపన్నుల వసూలుకు అవసరమైన వివరాలను నమోదును పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా త్వరితగతన ఇంటి నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీలో మంజూరైన 346 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి 167 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, వార్డ్ ఆఫీసర్ లింగం, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వట్టిపల్లి మండల కేంద్రంలో, రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని అడ్డుకున్న చిరు వ్యాపారస్తులు.



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో నాలుగు లైన్ల రోడ్డు, డివైడర్ నిర్మించడానికి పనులు ప్రారంభమైనవి. అందులో భాగంగా రోడ్డుపై నిర్మించుకున్న రేకుల షెడ్లు, రకరకాల నిర్మాణాలను తొలగిస్తున్నారు. చిన్నచిన్న వ్యాపారస్తులకు నష్టం వాటిల్లిందని ,ఆర్ సి సి నిర్మాణాలను కూడా తొలగించాలని, రోడ్డు రెండు వైపులా 60 ఫీట్ల వరకు కట్టడాలను తొలగించాలని, లేదా 40 ఫీట్ల వరకు తొలగించాలని, లేదంటే రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని, చిరు వ్యాపారస్తులు రోడ్డుపై ఆందోళన చేపట్టినారు. రోడ్డుపై వ్యాపారుల ఆందోళనను వట్పల్లి పోలీసులు అడ్డుకొనగా! వ్యాపారస్తులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగినది. జోగిపేట సిఐ అనిల్ కుమార్ వచ్చి, వ్యాపారస్తులకు నచ్చ చెప్పగా, 60 ఫీట్ల వరకు తొలగిస్తామని హామీ ఇవ్వగా ,,వ్యాపారస్తులు ఆందోళన విరమించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వట్టిపల్లి చిరు వ్యాపారస్తులు అందరు పాల్గొన్నారు.

# దాతల సహాయం మరువలేనిది

**- తగిరెడ్డి దేశిరెడ్డి, మండల విద్యాధికారి, నంగునూరు.**



మేజర్ న్యూస్, నంగునూరు: పేద విద్యార్థులకు విద్యా సౌకర్యాలను కల్పించేందుకు దాతలు అందించే సహాయం మరువలేనిదని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నంగునూరు బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 63 మంది విద్యార్థులకు నల్ల కావేరి గోవిందరాజులు దంపతులు సుమారు 40 వేల రూపాయల స్పోర్ట్స్ డ్రెస్సులను అందించారు. ఈ డ్రెస్సులను మండల విద్యా అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ లు గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈవో దేశిరెడ్డి మాట్లాడుతూ దాతలు అందించే సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ దాతలు అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీలత, నాయకులు రచ్చ సిద్దు, దాసరి రవి, ఉపాధ్యాయులు కవిత, నాగలత, సీఆర్పీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో అడ్మిషన్ పెంచే విధంగా కృషి చేయాలి


**: జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి రవీందర్ రెడ్డి**



మేజర్ న్యూస్, నంగునూరు: కళాశాలలో అడ్మిషన్ పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న బోధన తరగతులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆదేశించారు.అడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, అధ్యాపకులు జ్యోతి, బీమ్ రావు,భరత్, రమేశ్, రామకృష్ణ, శివశంకర్,స్వామి అశోక్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండలం ,ఎమ్మార్వోగా

**బాధ్యతలు స్వీకరించిన, చంద్రశేఖర్**



వట్ పల్లి .సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి ,మండలం ఎంఆర్ఓ శ్రీనివాసరావు, జిహెచ్ఎంసి ఎలక్షన్ బ్రాంచ్ కు బదిలీపై వెళ్లినారు. నూతన ఎంఆర్ఓగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించినారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ! తన ఉద్యోగం పట్ల, రైతుల పట్ల, ప్రజల పట్ల, అందరితో కలిసి బాధ్యత వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటుబుక్స్ పలకలు అందజేసిన ఉపాధ్యాయుడు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....... కుకునూరుపల్లి మండల పరిధిలోని మెదినిపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న తిరుమల వెంకటరమణ ఉపాధ్యాయుడు విద్యార్థిని విద్యార్థులకు నోటి పుస్తకాలు పలకలు,వారి తండ్రి జ్ఞాపకార్థం,ఎంఈఓ బచ్చలి సత్తయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకోవడానికి ఉపాధ్యాయుడు తన సొంత డబ్బులతో నోటు పుస్తకాలు పలకలు, గతంలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం గొప్ప విషయమని అన్నారు.ఉపాధ్యాయున్ని ఎంఈఓ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం వెంకటలక్ష్మి సిఆర్పి సంతోష్ పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డు తో నిరుపేద కుటుంబాలకు ఆసరా మాజీ సర్పంచ్ హమీద్ పాషా



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాల కుటుంబాలకు ఆహార భద్రత కార్డులు 165 మంజూరు కావడంతో నిరుపేద కుటుంబాలకు ఎంతో గాను ఆసరాగా ఉపయోగపడుతుందని మామిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ హమీద్ పాషా తెలిపారు బీఆర్ఎస్ పాలనలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు, మరియు 500 బోనస్, మహాలక్ష్మి, రైతు బీమా, సన్న బియ్యం, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బియ్యం తో పాటు విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు.గతంలో కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మండలంలోని మురికి కాలువలు,సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతులకు పరికరాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సహకార సంఘాల పనులు



మద్దూర్/మేజర్ న్యూస్ : సహకార సంఘాలు రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 అనే కార్యక్రమంలో భాగంగా సొసైటీ పాలకవర్గంతో కలిసి చైర్మన్ తిరుపతి రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం రేబర్తి సొసైటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేసినట్లు ఆయన తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి రైతులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో బోయిని శ్రీధర్, డైరెక్టర్ కరెడ్ల శ్రీధర్ రెడ్డి, డిసిసిబి నర్మెట్ట బ్రాంచ్ సూపర్వైజర్ రాము.

## చేర్యాల డివిజన్ సాధనే లక్ష్యంగా త్వరలో భవిష్యత్ కార్యచరణ

### ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపు

### - జేఏసీ చైర్మన్ డా ఆర్. పరమేశ్వర్



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష, చిరకాల కోరికైన చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడమే లక్ష్యంగా జేఏసీ త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనుందని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పేర్కొన్నారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశానికి బుట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ మాట్లాడుతూ.. నా వ్యక్తిగత ప్రయోజనాల కంటే నేనున్న పార్టీ ప్రయోజనాల కంటే ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. 2025 డిసెంబర్ లోపే రెవెన్యూ డివిజన్ సాధించాలనే లక్ష్య సాధనలో భాగంగా ప్రత్యక్ష పోరాటానికి జేఏసీ సిద్ధమైందని అన్నారు. త్వరలో విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, ఉద్యోగ,ఉపాధ్యాయ ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని బలోపేతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు. డివిజన్ సాధనకు ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదగిరి, కరెడ్ల రఘుపతి రెడ్డి, టీవీ నారాయణ, బుట్టి భిక్షపతి, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహ చారి, గుస్క రామదాసు, పోలోజు వెంకటాద్రి, ఎక్కలదేవి సుధాకర్, గడిపే బాలనర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, పోషబోయిన పరమశేఖర్, లింగంపల్లి బాబు, ఎండీ. దావీద్, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ బహూకరణ




మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కల్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు త్రాగునీటి కోసం తెలంగాణ ఉద్యమకారులు లకావత్ రజిత దేవేందర్ నాయక్ దంపతులు తమ కూతురు లకావత్ అర్వా జన్మదిన పురస్కరించుకొని గురువారం పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ దంపతులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా తమ వంతు సహాయంగా విద్యార్థులకు సురక్షిత మంచినీటిని అందించాలని ఉద్దేశంతో తమ కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని వాటర్ ప్యూరిఫైర్ అందజేసినట్లు తెలిపారు. పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేసిన రజిత దేవేందర్ నాయక్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, మల్లం ప్రదీప్ కుమార్, గుండె విజయ్, కరుణాకర్, జగ్గం రమేష్, అనిల్, ఉదయ్,కుమార్, సాయికుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓల శిక్షణా తరగతులను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవో రమాదేవి..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలంలోని 29 మంది బీఎల్ఓలకు స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్ జాబితా శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ18 సంవత్సరాల నుండి ఉన్న ఆడ మగ సంబంధించి ఓటర్ నమోదును చేసే బాధ్యత బిఎల్వోలదే అన్నారు. తప్పులు లేకుండా 1 నుండి 9 వరకు ఓటర్ జాబితాలను తయారు చేసి ఎన్నికల నిర్వహణకు బిఎల్వోలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ లు ప్రీతి,ఇమాద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,కంప్యూటర్ ఆపరేటర్లురాజు,కరుణాకర్,రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్,టై,బెల్ట్ పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తాండ గ్రామంలో గురువారం ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ టై బెల్ట్,లను నిజాంపేట మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు రాంచందర్ నాయక్, అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్, అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి, గ్రామస్తులు మోహన్ నాయక్,చింటు నాయక్, గణేష్ నాయక్,ప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



రామాయంపేట మేజర్ న్యూస్ :నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొమ్మట శ్రీధర్(28) గత ఐదు రోజుల క్రితం మద్యం మత్తులో పురుగుల మందు సేవించి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, దృష్టికి తీసుకెళ్లగా తక్షణ సహాయం కింద మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,చేతుల మీదుగా మృతుని భార్యకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మైనంపల్లి రోహిత్ రావు,హనుమంతరావు,లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మాట బాబు, సుధాకర్, బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రగతి ధర్మారంలో కరెంటు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండల పరిధిలోని ప్రగతి ధర్మారం సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు నేడు ఉదయం11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి ధర్మారం 33/11కెవి సబ్స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# షార్ట్ సర్క్యూట్ తో
# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు దగ్ధం...

✦ ఉదయం ఎనిమిది గంటల సమయంలో ప్రమాదం సంభవించింది
✦ ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడిన విద్యార్థులు
✦ పిల్లల ప్రాణాలు అరచేతిలో... ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో అగ్ని ప్రమాదం...
✦ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు..అప్రమత్తంతో విద్యార్థులను కిందకు దింపిన డ్రైవర్ నర్సింలు క్లీనర్
✦ అగ్ని ప్రమాదం మోటార్ విఫలం అయ్యిందా? విచారణలో స్పష్టత రావాలి
✦ అగ్నికి హాహుతి అయిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు
✦ ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపు చేశారు
✦ కళ్యాణి వెంచర్ సమీపంలో ఘటన








అమీన్ పూర్ మేజర్ న్యూస్: అమీన్ పూర్ మండల పరిధిలోనీ కళ్యాణి వెంచర్, రెన్లగడ్డ సమీపంలో గురువారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు విద్యార్థులను రోజు లాగే పికప్ చేసుకొని స్కూల్ కు వస్తున్న సమయంలో బ్యాటరీ- సమీపంలోని వైర్లు మెల్ట్ కావడంతో ఒక్కసారిగా బస్సులో పొగలు , మంటలు చెలరేగడంతో, విద్యార్థులు కేకలు వేయడంతో,వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ నర్సింలు - క్లీనర్ తో కలిసి బస్సులో ఉన్న 6 మంది విద్యార్థులను కిందకు దింపేశారు. ఉదయం 8 గంటల సమయంలో ఈ ఘటన అమీన్పూర్ మండలంలో చోటుచేసుకుంది. వెంటనే డ్రైవర్ నరసింహులు స్కూలు యాజమాన్యానికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, స్కూల్ యాజమాన్యం అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న అమీన్పూర్ పోలీసులు, వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేయడంతో అప్పటికే బస్సు సగభాగం పూర్తిగా కాలిపోయింది.

సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న ఆర్టీవో విజయ్ రావు మాట్లాడుతూ.... ఉదయం 8 గంటల సమయంలో స్కూల్ విద్యార్థులను-పికప్ కు వెళ్ళిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు కళ్యాణి వెంచర్, రేన్లగడ్డ సమీపంలోని అపార్ట్మెంట్ దగ్గర్లో ఉన్న విద్యార్థులను పికప్ చేసుకుని వస్తున్న సమయంలో బ్యాటరీ దగ్గర ఒక్కసారిగా పొగలు రావడంతో, విద్యార్థులు కేకలు వేయడంతో, గమనించిన అపార్ట్మెంట్ వాచ్మెన్, డ్రైవర్ ను అప్రమత్తం చేయడంతో వెంటనే బస్సులో ఉన్న విద్యార్థులను కిందకు దింపి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

వెంటనే ఫైర్ ఇంజన్ రావడంతో, సిబ్బంది బస్సులో నుండి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు.

ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యానికి తెలియజేశారు.

## రైతుల భూములపై పరిశ్రమల పేరుతో లాక్కోవడం దారుణం
## : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పీ.ప్రావీణ్యను కలిశారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కలెక్టర్‌ను కలిసిన ఆయన, లెటర్‌ప్యాడ్‌తో వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొండాపూర్ మండలంలోని మందాపూర్, మునిదేవునిపల్లి గ్రామాల్లో పరిశ్రమల పేరుతో సాగు భూములను ప్రభుత్వ అధికారులు లాక్కొనడానికి ప్రయత్నించడం తీవ్రంగా ఖండించదగిన చర్యగా అభివర్ణించారు. రైతుల భూములు లాక్కుంటే, వారి జీవనాధారమంతా చీలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

మునిదేవునిపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 92, 112, 154లో 293 ఎకరాలుమందాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 22లో 321 ఎకరాలు

మొత్తం 614 ఎకరాల భూమి - ఇవన్నీ దళితులు, బీసీలకు చెందిన సాగు భూములే అని పేర్కొన్నారు. అలియాబాద్, తోగర్‌పల్లి శివారుల్లో 43 ఎకరాలు రైతులకు సమాచారం లేకుండానే ముందస్తుగా పొజిషన్ తీసుకున్నారని తెలిపారు. ఆ భూములకు మార్కెట్ విలువ రూ. 2.5 కోట్లు ఎకరా ఉందని, కానీ ఇంకా పరిహార నిర్ణయం కూడా తీసుకోలేదని తెలిపారు. “సాగుకు అనుకూలంగా లేని భూములే పరిశ్రమలకు కేటాయించాలి,” అని స్పష్టం చేశారు. వర్షాధారిత పంటలు, బోర్ల ద్వారా కూరగాయలు, పండ్ల తోటల సాగు చేస్తున్న రైతులను అన్యాయంగా భూముల నుంచి బహిష్కరించడం చెల్లదన్నారు. ఏ పరిశ్రమ కోసం భూములు తీసుకుంటున్నారో పూర్తిగా సమాచారం లేకుండానే భూముల స్వాధీనం దారుణమన్నారు. భూములు ఇచ్చిన వారికి 600 గజాల స్థలం ఇవ్వాల్సిన విషయంపై ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు.నియోజకవర్గంలోని పెండింగ్ అభివృద్ధి పనులపై కూడా ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సంగారెడ్డి, సదాశివపేటలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. %ఖఖీ×ణజ, వీ==% నిధులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. సదాశివపేట ఎంపీపీ భవనం మిగిలిన పనులకు రూ. 85 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బైపాస్ రోడ్డు నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో సాగాలని, ఇప్పటికే జరిగిన సర్వే ప్రకారమే రోడ్డు వెడల్పును నిర్ణయించాలని కోరారు. సిద్ధాపూర్ రోడ్డు పనులు మధ్యలో ఆగిపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, పనులను పూర్తిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ పాల్గొన్నారు.

## మాధవానంద సరస్వతి స్వాములవారిని
### దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు





కొల్చారం మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి సందర్భంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వాముల వారిని కొల్చారం మండలం రంగంపేట ఆశ్రమంలో దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు అక్కడ స్వామివారి ఆశీర్వాదం తీసుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా లోని వివిధ మండలాల బిజెపి నాయకులు మరియు జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ నర్సాపూర్ బిజెపి నాయకులు కొల్చారం మండలం అధ్యక్షులు హరీష్ మాజీ అధ్యక్షులు దయాకర్ ఎంపీటీసీ యాదగిరి గంగరాజు రాజేందర్ గౌడ్ తమ్మలి సంతోష్ చింతల యాదగిరి పూల్ సింగ్ శ్రీశైలం గుండు నాని బిజెపి బూత్ అధ్యక్షులు మరియు జూలకంటి సంగమేశ్వర్ అక్కం గారి శ్రీహరి వివిధ గ్రామాల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామచంద్రాపురం ఇక్రిసాట్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం
### : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఆనుకొని డైమండ్ పాయింట్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రహదారి విస్తరణలో భాగంగా ఇక్రిసాట్ రైల్వే ఫెన్సింగ్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, జాతీయ రహదారి సంస్థ అధికారులతో కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని డైమండ్ పాయింట్ హోటల్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరొక చోటుకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ఆయా దళిత సంఘాల ప్రతినిధులతో చర్చించిన అనంతరం విగ్రహ ఏర్పాటునకు తుది నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డిఈ రామకృష్ణ, సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు రుద్రారం శంకర్, కావలి శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## : పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:మండల కేంద్రమైన జిన్నారంలో నిర్మిస్తున్న జీవనజ్యోతి జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేలా దేవాలయాలు నిర్మించడం సంతోషకరమన్నారు. జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. దేవాలయం నిర్మాణ అంశంలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులచే ఇప్పటివరకు 200 పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ మరికొన్ని ఆలయాలు నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో పరమతసహనం పొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, సిఐ నయ్ ముద్దీన్ , ప్రతాప్ రెడ్డి,గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# అక్రమంగా పార్క్ లో పోసిన మట్టి తొలగింపు కమిషనర్ కిషన్ ఆదేశాలతో చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే సంఖ్య 81, 84 లో కల ఎంట్రిచ్ ఇండస్ట్రియల్ పార్క్ స్థలంలో అక్రమంగా ప్రైవేటు వ్యక్తులు మట్టిని డంపు చేస్తున్నారని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు పై కమిషనర్ కిషన్ స్పందించారు. గురువారం పార్క్ లోని మట్టి డంపు చేసిన స్థలాన్ని పరిశీలించి బాధ్యులైన వ్యక్తులతోనే ట్రాక్టర్లతో డంపు చేసిన మట్టిని హిటాచి తో ట్రాక్టర్ల ద్వారా తొలగించే చర్యలు చేపట్టారు. కాగా ప్రైవేట్ వ్యక్తులు తమ సెల్లార్లో తీసిన మట్టిని పార్క్ స్థలంలో డంపు చేయవద్దని కమిషనర్ ఆదేశించారు.మరోసారి ఇలాంటి ఘటన చోటు చేసుకోకుండా చూడాలని హెచ్చరించారు. కాగా కోట్లు విలువైన ప్రభుత్వ పార్క్ స్థలాలను కబ్జా కాకుండా కాపాడేలా అధికారులు మున్సిపల్ బడ్జెట్ కేటాయించి ప్రహరీ గోడను నిర్మించాలని, చెట్ల ను నాటాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రంగంపేటలో గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి గురు పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి ఆశీస్సులు తీసుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం యువత విభాగం మండల అధ్యక్షులు సంతోష్ రావు నరేందర్ రెడ్డి రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ కొల్చారంమాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సంతోష్ కాశీనాథ్ ఆంజనేయులు రవితేజ రెడ్డి ఆయా గ్రామాల బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శరవేగంగా గ్రామాల అభివృద్ధి

## : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- కొడకంచి గ్రామంలో 62 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు**



జిన్నారం మేజర్ న్యూస్:నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని పటన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, 41 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, 11 లక్షల రూపాయలతో పుట్టుగూడలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని కాలనీలలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.సొంతింటి కలను సహకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని..త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్, వడ్డే కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ, వృద్ధుడికి తీవ్ర గాయాలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని నివసించే కిషన్ రావు (68) అనే వృద్ధుడిని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... ఐడిఏ బస్తీలో నివసించే కిషన్ రావు స్థానిక కెమికల్ పరిశ్రమలు బాయిలర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం 8:20 గంటలకు సొంత వ్యవసాయ పొలం వద్దకు వెళ్తుండగా అంబేద్కర్ కాలనీ సమీపంలోని సర్వీస్ రోడ్డు వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కిషన్ రావుకు తల వెనుక భాగాన, నడుముకు బలమైన గాయాలై రక్తస్రావం జరిగింది. వెంటనే గమనించిన స్థానికులు చికిత్స కోసం అంబులెన్స్ లో మమత ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుమారుడు రాజశేఖర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది

## : ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

**- ప్రధానమంత్రి కార్యాలయ అధికారినితో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్ - లబ్ధిదారులతో అధికారుల ముఖాముఖి**







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్ రూమ్ పథకాలలో పక్క ఇల్లు నిర్మించి ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.గురువారం ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ లతో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన రెండు పడక గదుల ఇండ్లను ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్ కలెక్టర్ ప్రావిణ్య, జిహెచ్ఎంసి కమిషనర్లు పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గల వసతులను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు మెరుగైన వసతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలిపారుత్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు, బ్యాంక్ సౌకర్యాలు, పోస్ట్ ఆఫీస్ ప్రైమరీ ఇంటర్ సెంటర్ అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ పాఠశాలు , ఇతర సౌకర్యాలు , వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు మెరుగైన రవాణా వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.2 బీహెచ్ కె కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు బస్సు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.లబ్ధిదారులు తమ వాటాగా పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాలని సూచించారు. తమ ఇండ్ల ఆవరణలో పచ్చని చెట్లు మొక్కలు నాటడం వల్ల ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని ఆ దిశగా లబ్ధిదారులకు కృషి చేయాలని అన్నారు.అనంతరం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో మహిళా సాధికారతలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను అధికారులు పరిశీలించారు స్వశక్తితో క్యాంటీన్ నడిపిస్తున్న మహిళలను అభినందించారు. మహిళాసాధికారత ,మహిళలఆర్థిక స్వాలంబనకోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా వివిధ వ్యాపారాలలో రాణించడానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ ఏం .చైతన్య కుమార్ , జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీదేవి , సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి , తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్, గృహనిర్మాణ శాఖ అధికారులు మున్సిప ల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# గురు పూర్ణిమ సందర్భంగా గురువులకు ఘన సత్కారం

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం

సంగారెడ్డి మేజర్ న్యూస్: ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ప్రకారం నేషనల్ లెవెల్ ఈవెంట్ గా మంగళవారం గురు పూర్ణిమ సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజియన్-18 అధ్యక్షులు కొంక రాజేశ్వర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలందించిన గురువులను శాలువా, జ్ఞాపిక, గురుదక్షిణ తో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సన్‌రైస్ హాస్పిటల్ అధినేత డా. స్వామి గౌడ్, మాణిక్ హాస్పిటల్ అధినేత డా. శ్రీలత, శిశుమందిర్ విభాగ్ నుండి వెంకటరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం. నర్సింలు గౌడ్, కార్యదర్శి కుందారపు రాజయ్య హాజరయ్యారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ తరఫున రీజినల్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్, ఐసీఐ సంగారెడ్డి అధ్యక్షులు వి.ఎన్ చారి , ఎగ్జిక్యూటివ్ లీడర్షిప్




కోఆర్డినేటర్ జె. రాజేశ్వర్ స్వామి, బిజినెస్ విభాగం నుంచి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు



సంగారెడ్డిమేజర్ న్యూస్ : అయ్యప్ప ఆపద్బాంధవ సేవాసమితి ఆధ్వర్యంలో


గురువారం సంగారెడ్డి పట్టణంలోని శ్రీరామ మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలకు పైగా అయ్యప్ప దీక్షను పాటించిన గురుస్వాములను ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ గురుస్వామి జయప్రకాష్ మాట్లాడుతూ ు "అయ్యప్ప దీక్షలో గురుస్వాముల పాత్ర ఎంతో కీలకం. భక్తులను సరికదా, సమాజాన్ని సైతం ధర్మ మార్గంలో నడిపించే వ్యక్తిత్వం గురువులకు ఉంటుంది. ఇలాంటి అభినందనీయ కార్యక్రమాల ద్వారా భక్తుల్లో భక్తి భావం పెంపొందుతుంది," అని తెలిపారు.

అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకలో పలువురు అయ్యప్ప భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చాతుర్మాస్య దీక్షలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు

## : సమస్త పాపాలను తొలగించే చాతుర్మాస్య దీక్ష శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రంగంపేట పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు గురువారం గురు పౌర్ణమి నుండి చాతుర్మాస్య దీక్ష ప్రారంభం చతుర్మాసాలు అంటే ఆషాఢ శుక్ల ఏకాదశి నుంచి కార్తీక శుక్ల ఏకాదశి వరకు గల సమయం నాలుగు నెలలు. ఆషాఢం, శ్రావణం, బాధ్రపదం, ఆశ్వయుజం ఈ నాలుగు నెలల పాటూ ఆచరించే దీక్షనే చాతుర్మాస్య దీక్ష అంటారుతెలుగు నెలలు ఏవైనా కానీ వాటిలో ఏకాదశి తిథులు చాలా ప్రత్యేకం. వాటిలో మొదటిది తొలి ఏకాదశి చివరిది ఉత్థాన ఏకాదశి. క్షీరసాగరంలో శ్రీ మహావిష్ణువు ఈ నాలుగు నెలలు శయనిస్తాడు. విష్ణువు శయనించే కాలంలో నేలపైనే నిద్రించడం, ఉద్రేకాన్ని కలిగించే ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం, నిరంతరం దైవారధనలో గడపడం, రోజూ ఒకే పూట భోజనం చేయటం, ఏకాదశులలో పూర్తిగా ఉపవాస దీక్ష చేయటం వంటి దీక్షా ధర్మాలను పాటిస్తారు. పీఠాధిపతులు, దీక్షితులు ఒకే స్థానంలో నివసించటం, క్షురకర్మలు నిషేధించడం వంటి నియమాలు పాటిస్తారు. చాతుర్మాస్య దీక్ష సమస్త పాపాలు తొలగిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. సత్యం, ధర్మం తప్పక తన భార్యకు దూరమై అనేక ఇక్కట్ల పాలైనప్పటికీ చాతుర్మాస్య వ్రతాన్ని హరిశ్చంద్ర మహారాజు మరువలేదని అందుకే చివరికి విజయం చేకూరిందని చెబుతారు.

# హైడ్రా కమిషనర్ను కలిసిన ముంపు బాధితులు



అమీన్ పూర్ మేజర్ న్యూస్: అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితులు గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

పెద్ద చెరువు పై భాగంలో ఉన్న ఐదువేల కుటుంబాల ఆస్తులకు తగిన న్యాయం చేయాలి అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను, కలిసిన 40 మంది జేఏసీ కమిటీ సభ్యులు, అమీన్ పూర్ పెద్ద చెరువు తూములు మూసివేయడంతో- బాచుపల్లి ప్రాంతం నుండి ఎగువ నీరు వచ్చి పెద్ద చెరువు ఫుల్ ట్యాంక్-లెవల్ కావడంతో , మా భూములు అన్ని మునిగిపోయాయి, అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, జేఏసీ ముంపు బాధితులు, సేట్ లైట్ రికార్డ్స్ ఆధారంగా సరైన నిర్ణయం తీసుకుంటామని మంపు బాధితులకు హైడ్రా కమిషనర్ తెలియజేశారు, అని ముంపు బాధితుల బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిరునామా సత్యనారాయణ ,సంజయ్ కుమార్, సత్యమూర్తి ,పూర్ణచంద్రరావు, టీవీ రావు ,మహమ్మద్, రమేష్ ,పీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులను కలిసిన పడమటి అనంత్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : తహసిల్దార్, ఎంపీడీవో, సీఐ, ఎస్ఐలకు మర్యాదపూర్వకంగా కలిసిన యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి కొండాపూర్ మండలంలో యువ నాయకుడు, ప్రజాసేవకుడు పడమటి అనంత్ రెడ్డి స్థానిక మీడియా మిత్రులతో కలిసి మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. తహసిల్దార్, అశోక్. ఎంపీడీవో, సత్తయ్య. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ), సుమన్. సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)లను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల సంక్షేమానికి కలిసి పనిచేసేందుకు ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై చర్చలు జరిపి, ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని అనంత్ రెడ్డి తెలియజేశారు. మీడియా మిత్రులతో కలిసి అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి. మీడియా మిత్రులు. యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి మహోత్సవాల్లో

## పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు









రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీ మరియు మ్యాక్ సొసైటీ కాలనీలో ఇవాళ ఘనంగా నిర్వహించిన గురు పౌర్ణమి మహోత్సవ కార్యక్రమాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి , భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు గురువుల పట్ల కృతజ్ఞతాభివ్యక్తిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నివాసితులు, భక్తులు, యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గురు తత్వాన్ని స్మరించుకునే ఈ పర్వదినాన్ని ప్రజలతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని వారు తెలిపారు.

## పలు దేవాలయాలలో గురు పౌర్ణమి వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గురు-పౌర్ణమి పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని విట్టలేశ్వర మందిరం.. మాణిక్ ప్రభు మందిరం .. శ్రీ సరస్వతి శిశుమందిర్ లలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయాలలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రచారణలతో భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.. విఠలేశ్వర మందిరంలో మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో రుక్మిణి విఠలేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి పట్టణ పురవీధుల గుండా భక్తులు రచనలు కీర్తనలు చేస్తూ పల్లకి సేవ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# పింక్స్ అండ్ బ్లూస్ ప్రారంభించిన పోనీ సలూన్స్ కన్వర్షన్

## - స్థానిక సలూన్ల కోసం మార్గదర్శకమైన కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశీయ బ్యూటీ మరియు వెల్‌నెస్ రంగంలో అగ్రగామిగా పేరొందిన పింక్స్ అండ్ బ్లూస్, తన విప్లవాత్మకమైన "పోనీ సలూన్స్ కన్వర్షన్" కార్యక్రమాన్ని గర్వంగా ప్రారంభించింది. చిన్నస్థాయి, బ్రాండ్ లేని సలూన్లను శక్తివంతంగా తయారుచేయడం, మరియు నాయీ బ్రాహ్మణుల వారసత్వాన్ని కాపాడడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. 20 సంవత్సరాల క్రితం శ్రీమతి సీతాదేవి గారి చేత స్థాపించబడిన పింక్స్ అండ్ బ్లూస్, ఒకే బ్రాండ్ కింద ప్రొఫెషనల్, హైజెనిక్, నాణ్యమైన సేవలను అందించి, బ్యూటీ %ఽ% వెల్‌నెస్ అనుభవాన్ని నూతనంగా నిర్వచించాలనే స్పష్టమైన లక్ష్యంతో ప్రారంభమైంది. కాలక్రమంలో, ఇది విశ్వాసానికి, నాణ్యతకు ప్రతీకగా మారింది, కస్టమర్-ఫస్ట్ (వినియోగదారుడే ప్రధానం) సిద్ధాంతాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతోంది.

ఈ దృక్పథానికి అనుగుణంగా, సాధారణ ప్రజలకు శుభ్రమైన మరియు ప్రొఫెషనల్ వాతావరణంలో ఖర్చుకితగ్గిన, నాణ్యమైన గ్రూమింగ్ సేవలను అందించేందుకు పోనీ సలూన్స్ అనే యూనిట్‌ను ప్రారంభించారు. ఇప్పుడు, సీతాదేవి మేడం మరో దూరదృష్టి నిర్ణయంగా, పోటీతో కూడిన మార్కెట్లో నిలబడడంలో ఇబ్బంది పడుతున్న చిన్న స్థాయి, బ్రాండ్ లేని సలూన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోనీ సలూన్స్ కన్వర్షన్ ప్రోగ్రాం ను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, నాయీ బ్రాహ్మణుల సలూన్ కమ్యూనిటీను సహకరించడం మరియు బలోపేతం చేయడం. మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ, బ్రాండ్ గుర్తింపులేకపోవడం వంటివి చాలామంది సలూన్లను ఎదుర్కొంటున్న సమస్యలు. ఈ కన్వర్షన్ మోడల్ ద్వారా వారు పోనీ సలూన్స్ బ్రాండ్ కింద తమ వ్యాపారాలను అప్‌గ్రేడ్ చేసుకోగలుగుతారు %-% ఇందులో ఆధునిక వ్యాపార ప్రక్రియలు,శిక్షణ, నైపుణ్య అభివృద్ధి,బ్రాండింగ్, మార్కెటింగ్ మద్దతు,వినియోగదారుల విశ్వాసంఅన్నీ పొందగలుగుతారు. అంతేకాకుండా, వారు తమ సొంత యాజమాన్యాన్ని కొనసాగించవచ్చు.శ్రీ వికాష్ గారు నేతృత్వంలోని జన శక్తి నయీ బ్రాహ్మణ సంఘం సహకారంతో, పింక్స్ అండ్ బ్లూస్, జూలై 9, 2025న హైదరాబాద్‌లోని రాంకోటిలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో ఒక భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలోని సెలూన్ల యజమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోనీ సెలూన్స్ కుటుంబంలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలు, మద్దతు నిర్మాణం మరియు భవిష్యత్తు సామర్థ్యం గురించి వారికి అవగాహన కల్పించడంపై ఈ ఈవెంట్ యొక్క ముఖ్య ఉద్దేశం.

"ఇది కేవలం ఒక వ్యాపార నమూనా కాదు %-% ఇది సంప్రదాయం, కమ్యూనిటీ, అభివృద్ధిపై ఆధారపడిన ఒక సామాజిక ఉద్యమం" అని సీతాదేవి మేడం అన్నారు.పింక్స్ అండ్ బ్లూస్ ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర వృద్ధికి అనుకూలమైన అవకాశాలను కల్పించడాన్ని, మరియు స్థానిక ప్రతిభను, వారసత్వాన్ని కాపాడేందుకు తన నిబద్ధతను మళ్లీ వెల్లడించింది.

# బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి : ఎన్.రామచంద్రరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కల్తీ కల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు పరామర్శించారు. ఆసుపత్రిలో బాధితులకు అందుతున్న వైద్యంపై ఆయన ఆరా తీశారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రామ్ చందర్ రావు మాట్లాడుతూ రోజువారి కూలిపని చేసుకొనే వారు ఇలా కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురవ్వడం బాధాకరమని అన్నారు. వీరందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలిని అన్నారు. ఇప్పటికే కల్తీకల్లు వల్ల ఆరుగురు చనిపోయారని అన్నారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం ఇక్కడచాలా స్పష్టంగా కనిపిస్తోందని అయిన ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని.. బాధితులందరికీ మెరుగైన వైద్యం ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా అందించాలని అన్నారు. అదేవిధంగా సమగ్ర విచారణ జరిపి ఇందుకు కారణమైన వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఒబిసి మోర్చా సభ్యులు ఆనంద్ గౌడ్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు , అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు గురుప్రసాద్, పవన్ పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఉచిత విద్యా అవకాశం దక్కించుకున్న హైదరాబాద్ విద్యార్థిని



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన దువా అహ్మద్ షెరీఫ్‌కు గ్లోబల్ భారతీయ అంతర్జాతీయ పాఠశాలలో చదివే అవకాశం లభించింది. ఆమెకు గ్లోబల్ పౌర విద్యార్థి పథకం కింద రెండు సంవత్సరాల సీనియర్ ద్వితీయక పాఠశాల (పదకొండు, పన్నెండు తరగతులు) పూర్తిగా ఉచితంగా చదివే అవకాశం లభించింది. ఈ విద్యకు సంబంధించిన రెండు సంవత్సరాల పాఠశాల ఖర్చులు, వసతి, భోజనం, జీవన ఖర్చులు అన్నీ కలిపి ఒక కోట్ల రూపాయల వరకు అవుతాయి. వీటన్నిటినీ పాఠశాలే భరిస్తుంది దిల్లీ ఏరోసిటీ ప్రాంతంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో దువా సహా ఈ సంవత్సరం దేశం నలుమూలల నుంచి ఎంపికైన పదిమంది ప్రతిభావంతుల విద్యార్థులను సన్మానించారు. ఈ పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, కలలకు బలమిచ్చే పథకమని, భవిష్యత్తులో నాయకులుగా, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలని గ్లోబల్ పాఠశాలల సమూహం విద్యా ఉపనిర్వాహకుడు ప్రమోద్ త్రిపాఠి అన్నారు.

దువా ఎంపికకు కఠినమైన పరీక్షలు, ఇంటర్వ్యూ, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార కౌశల్యాలపై పరిశీలనలు జరిగాయి. "ఈ పథకం నా జీవితంలో అత్యంత కీలక ఘట్టం. ఇది నా శ్రమకు గుర్తింపు. సమాజానికి ఉపయోగపడే విధంగా నేర్చుకోవాలని, ఉన్నతంగా ఎదగాలని ప్రేరణ కలిగిస్తోంది. ఇదే నిజమైన ప్రారంభం" అని దువా అహ్మద్ షెరీఫ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. గ్లోబల్ భారతీయ అంతర్జాతీయ పాఠశాల ప్రతి సంవత్సరం ఈ విద్యా పథకాన్ని ప్రకటించి, అర్హులైన విద్యార్థులను ఎంపిక చేస్తూ, వారిని సింగపూర్ వంటి దేశాల్లో ఉన్నత విద్యకు పంపిస్తోంది. ఈ పథకం ద్వారా విద్యార్థులు సీబీఎస్‌ఈ విధానంలో లేదా అంతర్జాతీయ ద్వితీయక పాఠ్య ప్రణాళికలో తమ చదువును కొనసాగించవచ్చు. సింగపూర్ పాఠశాల అత్యుత్తమ బోధన సిబ్బంది, ఆధునిక సదుపాయాలతో ప్రపంచ స్థాయి విద్యను అందిస్తుంది.



గురుపౌర్ణమి సందర్భంగా కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 లో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ రాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫణీంద్ర, గంధం రాజు, అరవింద్ రెడ్డి, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్ భక్తులు పాల్గొన్నారు

# చేనేత కళాకారులకు వైద్య పరీక్షలు...



సోమాజిగూడ / మేజర్ న్యూస్ : చేనేతకళాకారులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యం పట్ల ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవడం మంచి పరిణామమని కార్డియాలజిస్ట్ డాక్టర్ టిప్పు సుల్తాన్ అన్నారు. గురువారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన లోని చేనేత కళాకారులకు జయంతి హాస్పిటల్స్ వైద్య సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. బీపీ, షుగర్ తో పాటు పలు పరీక్షలు నిర్వహించి వారికి తగు సలహాలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. చేనేత కారుల ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని, వారి పనిలో నిమిత్తమై ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తుంటారని, వారికోసమే ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు తెలిపారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ సుంకర నరేష్‌పై జారీ చేసిన ఉత్తర్వులపై స్టే ఇచ్చిన హైకోర్టు



కాప్రా, మేజర్ న్యూస్:హైకోర్టు న్యాయ వాది సుంకర నరేష్ ను బార్ కౌన్సిల్ నుంచి తొలగించడంపై హైకోర్టు బుధ వారం స్టే జారీ చేసింది. తెలంగాణ బార్ కౌన్సిల్ ఈ నెల ఒకటవ తేదీన తొమ్మిది మంది న్యాయవాదుల ఫోటోలతో ఫేక్ సర్టిఫికెట్స్ కారణంగా బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. ఈ విషయంపై న్యాయవాది సుంకర నరేష్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ కౌన్సిల్ బాలయ్య తరుపున సీనియర్ న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ బార్ కౌన్సిల్ చర్య కుట్ర పూరితంగా, ఎటువంటి సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా, ముందస్తు ప్రణాళికలో భాగంగా నరేష్ పేరును మిగిలిన న్యాయవాదులతో చేర్చడం ముమ్మాటికి పిటిషనర్ యొక్క ప్రతిష్టను దిగజార్చడానికి చేసిన చర్య అని తెలిపారు. బార్ కౌన్సిల్ తరుపు న్యాయవాదికి మూడు రోజులు సమయం ఇచ్చి సమాధానం తెలపాలన్న న్యాయస్థానం సదరు న్యాయవాది వాదనలు విన్న తరువాత, పిటిషన కౌన్సిల్ వాదనలతో ఏకీభవించి బుధవారం సుంకర నరేష్ ను బార్ కౌన్సిల్ నుండి తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది.

# శ్రీ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ గురు పూర్ణిమ వేడుకల్లో ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగురుపూర్ణిమ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ సాయిబాబా దేవాలయంలో డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ సాయిబాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, మారుతి, పద్మ, శ్రీ దేవి, ప్రశాంత్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాసపురం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

### పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాసపురం కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ గురుపూర్ణిమ హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా పరిగణించబడుతుందని ప్రతి ఏడాది ఆషాడ పౌర్ణమి నాడు ఈ పండుగను జరుపుకుంటారని జ్ఞాన దాతలైన గురువులకు మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియేసే ప్రత్యేక సందర్భమన్నారు. గురుపూర్ణిమ పర్వదినం ప్రతి ఒక్కరికి శాంతి, సంతోషం, ఆరోగ్యం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాసపురం కాలనీ ప్రసిడెంట్ మధుగౌడ్, టెంపుల్ చైర్మన్ లక్ష్మినారాయణ, అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు హరీందర్‌రెడ్డి, సాయికిరణ్‌గౌడ్ త దితరులు పాల్గొన్నారు.

# పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్ నిర్మాణాలు

▶ అధికార అనుమతులు లేకుండా రోడ్లు, ప్రహరీ నిర్మాణాలు ▶ సర్వే నంబర్లు 194, 196, 16, 92లలో అక్రమంగా వెంచర్ అభివృద్ధి ▶ నాళాలు కబ్జా - రైతుల పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు
▶ రంగురంగుల బ్రోచర్లు విడుదల - ప్రజలను మోసం చేసే ప్రయత్నం
▶ ఫైనల్ లేఅవుట్ లేకుండానే ప్లాట్ అమ్మకాలు ▶ గతంలో కూల్చివేతలు చేసినా మారని తీరు
▶ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని మునిగినపల్లి గ్రామంలో అనుమతులు లేకుండానే వెంచర్ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. శ్రీ రఘునాథ డెవలపర్స్ పేరుతో సర్వే నంబర్లు 194, 196, 16, 92లలో గేటెడ్ కమ్యూనిటీగా ప్రహరీ నిర్మాణం, రోడ్ల అభివృద్ధి చేపడుతున్నారు. ఈ భూముల్లో పలు ప్రభుత్వ నియమావళులు ఉల్లంఘిస్తూ అక్రమంగా మట్టి తరలింపు, నాళాల కబ్జా, నీటి ట్యాంకుల నిర్మాణం మొదలైన పనులు చేపడుతున్నారు. గ్రామ పరిధిలోని రైతుల పొలాలకు వెళ్లే మార్గాలను కూడా మూసివేయడం వల్ల స్థానిక రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వెంచర్‌కు సంబంధించి ఫైనల్ లేఔట్ అనుమతి లేని పరిస్థితిలోనూ, ఆకర్షణీయంగా రంగురంగుల బ్రోచర్లు ముద్రించి ప్లాట్లు అమ్మే ప్రయత్నాలు ప్రారంభించారు. అధికార అనుమతులు లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గతంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు కూల్చివేతలు జరిపినప్పటికీ, మళ్లీ అదే తీరు కొనసాగుతోంది. ప్రజలకు నష్టం కలిగించే ఈ విధమైన అక్రమ ప్రాజెక్టులపై వెంటనే విచారణ జరిపి, పనులను నిలిపివేయాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొందిన పద్మావతి హాస్పిటల్ - పిసిసి సభ్యులు మున్నూరు కిషన్



రేగోడు మేజర్ న్యూస్:అనతి కాలంలోనే మంచి గుర్తింపు ను వట్ పల్లి లోని పద్మావతి హాస్పిటల్ పొందిందని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అన్నారు. రేగోడు మండలంలోని గజ్వాడా గ్రామంలో గురువారం వట్టుపల్లి మండలంలోని పద్మావతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు136 మంది సేవలను సద్వినియోగం చేసుకున్నారని ఆస్పత్రి నిర్వాహకులు షఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలోపద్మావతి హాస్పిటల్ వైద్యులు కె.కె. కృష్ణ, తపస్వి, యజమాన్యం నగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాంకాల భిక్షపతి జ్ఞాపకార్థం కుట్టు మిషన్ అందజేత



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణం,స్థానిక పారుపల్లి వీధికి చెందిన మాంకాల బిక్షపతి 72వ జయంతి సందర్భంగా ఓ పేదింటి మహిళకు దాత యొక్క స్వగృహంలో కుట్టు మిషన్ అందజేశారు మాంకాల భిక్షపతి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా మాంకాల భిక్షపతి కొడుకు సిద్దిపేట శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం అధ్యక్షులు,శ్రీ సంతోషిమాత దేవాలయ మాజీ చైర్మెన్ డా. మాంకాల నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ తండ్రి గత సంవత్సరం కాలం చేశారని వారి జ్ఞాపకార్థం కొంత మందికి స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో పేదవారికి బాసటగా నిలిచే ప్రయత్నంలో భాగంగా కుట్టు మిషన్ అందజేశామని ఇటువంటి సేవలు భవిష్యత్తులో నిరంతరం కొనసాగిస్తామని తమ కుటుంబ సభ్యులందరూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతారని తెలిపారు. పేదవారు ఎవరైనా తమను సంప్రదించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో మాంకాల నాగరాణి,సంతోష్ కుమార్,సుప్రియ, స్ఫూర్తి,సమీక్ష తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం:



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి బాధితులకు 9,30,000 చెక్కుల పంపిణీ కొల్చారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తొమ్మిది లక్షల 30 వేల చెక్కులను గురువారం నాడు అందజేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల యువత అధ్యక్షుడు సంతోష్ రావు కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సంతోష్ రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ నరేందర్ రెడ్డి కాశీనాథ్ రవితేజ రెడ్డి వేమారెడ్డి రమేష్ ఆంజనేయులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న పూజారి భవాని



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ గ్రామానికి చెందిన పూజారి భవాని ఫిజికల్ ఎడ్యుకేషన్ లో పి హెచ్ డి పరిశోధనాత్మక వ్యాసాలను సమర్పించి ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ వెంకట రెడ్డి పరిశోధన మార్గదర్శకులుగా పూజారి భవానికి ప్రోత్సహించారు. మహిళా కళాశాల క్రీడాకారుల శారీరక జీవవైవిధ్యంపై ఆమె సమర్పించిన వ్యాసాలు ఆమెకు డాక్టరేట్ పట్టా సాధించిపెట్టాయి. డాక్టరేట్ పట్టా సాధించడం పై ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు పూజారి భవానీని అభినందించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ వారి పల్లకి సేవ

పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల వన దుర్గా భవానీ అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా



గురువారం నాడు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన నాయకులు

## కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి : పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్లో గురువారం గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ఉపాధ్యాయులు అధ్యాపకులను స్థానిక మున్సిపల్ బిజెపి శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సమాజ నిర్మాణంలో గురువుల పాత్రను కొనియాడుతూ వారిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి నాయకులు టి. రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, స్థానికులు అఖిల్, మోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతిలేని తరగతుల తనిఖీ

- తల్లిదండ్రులకు మరియు పౌరసమాజానికి సమాచారం
- తూప్రాన్ మండల విద్యాధికారి పార్వతీ సత్యనారాయణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో జాతీయ రహదారికి సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కు ప్రీ-ప్రైమరీ నుండి 8వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉన్నది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా 9వ తరగతి నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిన నేపథ్యంలో, తూప్రాన్ మండల విద్యాధికారి డా. పర్వతి సత్యనారాయణ, అకస్మాత్తుగా పాఠశాలలో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో అనుమతిలేని 9వ తరగతిని నడుపుతున్న విషయం బయటపడినదిగా తెలిపారు. అంతేకాకుండా, విద్యా శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల ప్రాంగణంలో ఏకరూప దుస్తులను (యూనిఫాం) విక్రయిస్తున్న విషయమూ వెల్లడైనది. ఈ నేపథ్యంలో, సంబంధిత పాఠశాల యాజమాన్యానికి తక్షణమే 9వ తరగతిని నిలి పివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే, నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటివరకు ఎందుకు ఈ తరహా కార్యకలాపాలు నిర్వహించారన్నదానిపై రెండు రోజుల్లోగా వివరణ (సమాజాయిషీ) ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తే, తగిన విధంగా విద్యాశాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని డా. పర్వతి సత్యనారాయణ గారు హెచ్చరించారు. ఈ సందర్భంలో, తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు మరియు పౌరసమాజం నిబంధనలకు విరుద్ధంగా పని చేసే విద్యాసంస్థలపట్ల జాగ్రత్త వహించాలని, అలాగే విరుద్ధ కార్యకలాపాలపై అవగాహన కలిగి బాధ్యతాయుతంగా స్పందించాలని కోరారు.